ప్రజలకు అందుబాటులో ఉండాలి : కలెక్టర్

రికార్డులు పరిశీలిస్తున్న కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

నర్మెట, ఏప్రిల్ 22: వేసవిలో ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. మండల కేంద్రంలోని పీహెచ్‌సీని సోమవారం ఆయన తనిఖీ చేశారు. ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు, మెడిసిన్ నిల్వ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఓపీ సేవలు మరింత పెంచాలని ఆయన సూచించారు. పీహెచ్‌సీలో అన్ని రకాల రక్త, మూత్ర పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. విధుల పట్ల అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట పీహెచ్‌సీ వైద్యుడు స్టెల్లా, సిబ్బంది ఉన్నారు.

తీగారంలో కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆంజనేయులు

కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన తహసీల్దార్

జఫర్‌గఢ్, ఏప్రిల్ 22 : మండలంలోని ఒబులాపూర్, హిమ్మత్‌నగర్, తమ్మడపల్లి(జీ), తీగారం గ్రామాల్లో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసీల్దార్ అంబటి ఆంజనేయులు సోమవారం పరిశీలించారు. ఆదివారం రాత్రి కురిసిన పలుచోట్ల ధాన్యం తడిసింది. ఈ నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల్లోని రైతులతో ఆయన మాట్లాడారు. సేకరించిన ధాన్యాన్ని వెంటనే లారీల్లో రైస్ మిల్లులకు తరలిస్తున్నారా లేదా అనే వివరాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని తహసీల్దార్ ఆంజనేయులు నిర్వాహకులను ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో ఆర్‌ఐ అనిల్‌బాబు పాల్గొన్నారు.

ఈరవెన్నులో చిన్నారులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న మల్లేశ్వరి

అంగన్‌వాడీ కేంద్రాలను వినియోగించుకోవాలి

ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మల్లేశ్వరి

పాలకుర్తి, ఏప్రిల్ 22: అంగన్‌వాడీ కేంద్రాలను గర్భిణులు, బాలింతలు, చిన్నారులు వినియోగించుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ బీ మల్లేశ్వరి అన్నారు. సోమవారం మండలంలోని ఈరవెన్ను అంగన్‌వాడీ కేంద్రంలో ఐదేళ్ల విద్యాభ్యాసం పూర్తి చేసుకున్న చిన్నారులకు గ్రాడ్యుయేషన్ డేతోపాటు ఈసీసీఈ దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రాథమిక పాఠశాలకు వెళ్తున్న విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు.ఈసందర్భంగా మల్లేశ్వరి మాట్లాడుతూ చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపిస్తే ఆరోగ్యంతో పాటు విజ్ఞానం పెంపొందుతుందన్నారు. మరోవైపు ఈసీసీఈ (ఎర్లీ చైల్డ్‌హుడ్ ఎడ్యుకేషన్) వేడుకలు నిర్వహించి చిన్నపిల్లలను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్చుకుంటున్నట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉమారాణి, అరుణ, వాణి, స్వరూపరాణి, ఆయా సరోజన పాల్గొన్నారు.

క్యామ మల్లేశ్‌కు టైలర్స్ జేఏసీ మద్దతు

ఎంపీ అభ్యర్థి మల్లేశ్‌తో టైలర్స్ జేఏసీ నేత తిరుపతి

బచ్చన్నపేట, ఏప్రిల్ 22 : పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ నుంచి భువనగిరి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న క్యామ మల్లేశ్‌కే మా మద్దతు ఉంటుందని టైలర్స్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు గాలి తిరుపతి ప్రకటించారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న టైలర్స్ అందరూ బీఆర్‌ఎస్‌కే మద్దతు ప్రకటించారని వివరించారు. ఉద్యమ నేత కేసీఆర్ హయంలోనే తెలంగాణలో సబ్బండ వర్గాలు అభివృద్ధి చెందాయన్నారు. అన్ని వర్గాల ప్రజలు భువనగిరి నియోజకవర్గంలో బీఆర్‌ఎస్‌నే ఆదరిస్తున్నారని అన్నారు. అందు కే ఈ ఎన్నికల్లో కారు గుర్తుకే ఓటెయ్యాలని ఆయన ప్రజలను కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
I, **SAVURE KAMALA** (New Name), previously called **MODE RAJITHA** (Old Name), and residing at H.No. 1-68, Peddapur Village, Athmakur Mandal, Hanumakonda Dist.-506342, T.S., India. and solemnly declare.

WANTED
jobs Apply Now!
★Wanted PRO's for degree College admissions (22 years Experience College). Contact Immediatly. Cell: 8121554649
NTW-323199

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

మెరుగైన సేవలకు విద్యుత్ సిబ్బందికి శిక్షణ

స్టేషన్ ఘన్‌పూర్, ఏప్రిల్ 22 : విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడంతోపాటు, సంస్థ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై పాలకుర్తి సబ్ డివిజన్ పరిధిలోని విద్యుత్ శాఖ సిబ్బందికి శిక్షణ ఇచ్చినట్లు స్టేషన్‌ఘన్‌పూర్ డీఈ హుస్సేన్ నాయక్ తెలిపారు. సోమవారం నిర్వహించిన శిక్షణ శిబిరానికి ఎస్‌ఈ వేణుమాధవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హుస్సేన్‌నాయక్ మాట్లాడుతూ బిల్లింగ్, రెవెన్యూ వసూలు, మీటర్లు పనిచేసేలా చూడడం, విద్యుత్ లైన్ల పర్యవేక్షణ, నిర్వహణ, లోపాలు సరిచేయడం, ట్రాన్స్‌ఫార్మర్ల, సబ్ స్టేషన్ల నిర్వహణ, మరమ్మతులు, విద్యుత్ చౌర్యం నివారించేందుకు శిక్షణ ఇచ్చామన్నారు. కార్యక్రమంలో డీఈ (టీ) ఇన్‌చార్జి ప్రభావతి, ఏడీఈ సత్యనారాయణ, ఎస్‌ఏవో జయరాజ్, జీఎం ఆడిట్ సత్యనారాయణ, లైన్ ఇన్‌స్పెక్టర్ ఐలేశ్, లైన్‌మెన్ కాలురాం, పెద్దిరెడ్డి పాల్గొన్నారు.

సాదా సీదాగా మండల సభ

పాలకుర్తి, ఏప్రిల్ 22: స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీపీ నల్ల నాగిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా ముగిసింది. సభకు ఎంపీడీవో రాములు, జడ్పీకో–ఆప్షన్ సభ్యుడు ఎండీ మదార్‌తోపాటు పలు శాఖల అధికారులు హాజరయ్యారు. ఎన్నికల కోడ్ ఉన్నందున మండల సభను వాయిదావేశారు. మండలంలో అత్యవసర సమయంలో తాగు నీటి సమస్య తలెత్తితే సంబంధిశాఖ అధికారులు సమాచారం అందించాలని మండల సభలో పలువురు పేర్కొన్నారు.

మాట్లాడుతున్న ఎంపీపీ నాగిరెడ్డి

అకాల వర్షంతో రాలిన మామిడి

- పలు గ్రామాల్లో తడిసిన ధాన్యం
- అపార నష్టంతో రైతుల ఆవేదన

మంథోనిగూడెంలో నేలరాలిన మామిడి కాయలు

లింగాలఘనపురం, ఏప్రిల్ 22 : ఈదురు గాలులతో అకాల వర్షం కురవడం తో రైతులకు తీవ్రనష్టం వాటిల్లింది. మం డలంలోని నేలపోగుల, సిరిపురం, నవాబుపేట., వడిచర్ల, మంథోనిగూడెం, జీడికల్ గ్రామాల్లో ఆదివారం రాత్రి ఉరుములు, మెరుపులతో వర్షం కురిసింది. ఈదురు గాలులతో సుమారు 2 వేల ఎకరాల్లోని మామిడితోటల్లో కాయలు నేల రాలాయి. ఈసారి మామిడి అంతంత దిగుబడులుండగా ప్రకృతి బీభత్సం తో మామిడి తోటలకు నష్టం వాటిల్లిందని మంథోనిగూడేనికి చెందిన రైతులు మంద బాలమల్లయ్య, వెంకటయ్య, సత్యనారాయణ, ఉప్పలయ్య, సిద్ధులు, శివకుమార్ తెలిపారు. వడిచర్లలో మామిడి తోటను లీజుకు తీసుకున్న పెద్దమ్మ శ్రీనివాస్ మాట్లాడుతూ తోట యజమానికి రూ. 2 లక్షలకు లీజుగా తీసుకున్నానని వివరించారు. గాలివాన రూపంలో మామిడి కాయలు రాలడంతో 60 నుంచి 70 శాతం వరకు నష్టం వాటిల్లిందని ఆవేదన చెం దాడు.

600 ఎకరాల్లో తోటలకు నష్టం..

అకాల వర్షం, ఈదురుగాలులతో మండలంలో సుమారు 600 ఎకరాల్లో మామిడి తోటలకు నష్టం జరిగిందని ఉద్యానవన శాఖ మండల అధికారి ధీరజ్ తెలిపారు. పండ్ల తోటలు ప్రకృతి విపత్తుకు 33 శాతం ధ్వంసం అయితేనే ప్రభుత్వం నష్టపరిహారం అందిస్తుందన్నారు. మరోవైపు గాలివానతో పలుగ్రామాల్లో ఆదివారం రాత్రి విద్యుత్ సరఫరా నిలిచి ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. అనంతరం విద్యుత్ అధికారులు మరమ్మతు చర్యలు చేపట్టి గంట అనంతరం పునరుద్ధరించారు. మరోవైపు వనపర్తి–కొత్తపెల్లి గ్రామాల మధ్యనున్న రహదారిపై ఓ చెట్టు కూలిపోవడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఐకేపీ కేంద్రాల్లోని ధాన్యం తడవకుండా రైతులు పరదాలు కప్పి ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు.

పాక్షికంగా ధ్వంసమైంది ..

లింగాలఘనపురం మండలంలో 600 ఎకరాల్లో రైతులు మామిడి తోటలను పెంచుతున్నారు. ఆదివా రం రాత్రి కురిసిన గాలివాన తోటలకు పాక్షికంగా నష్టం కలిగించింది. ప్రకృతి విపత్తులకు పండ్లతోటలు 33 శాతానికి పైగా ధ్వంసం అయితేనే ప్రభుత్వం నష్టపరిహారం ఇస్తుంది. మండలంలో తక్కువ నష్టం ఉన్నందున నష్టపరిహారం అందించే అవకాశాలు తక్కువే.

- ధీరజ్, ఉద్యానవనశాఖ మండలాధికారి

గాలివానతో రైతులకు నష్టం..

ఈ పర్యాయం మామిడి కాయలు అంతంతగానే దిగుబడి వచ్చింది. దశాబ్దాల నుంచి మామిడి తోటతో జీవనోపాధి పొందుతున్నా. గాలివానతో కాయలు నేలరాలాయి.

- మంద సత్యనారాయణ, మంథోనిగూడెం.

ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలి..

రాష్ట్ర ప్రభుత్వం కుంటి సాకులు చెప్పకుండా మామిడి రైతులకు పరిహారం ఇవ్వాలి. నా పంటంతా నేలపాలైంది

- శివకుమార్, మంథోనిగూడెం

కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ హుస్సేన్

వర్షంతో తడిసిన ధాన్యం..

దేవరుప్పుల : మండలంలో ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి పలు చోట్ల ధాన్యం తడిసిందని తహసీల్దార్ హుస్సేన్ తెలిపారు. సోమవారం ఆయన పలు గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. రైతులు ముందు జాగ్రత్త పడి ధాన్యం రాసులపై టార్పలిన్ షీట్లు కప్పడంతో పెద్దగా నష్టం జరగలేదు. పెదతండాలో కొంత మేరకు ధాన్యం తడువగా ఆరబోశారు. కొత్తవాడలో బస్తాల్లో నింపిన ధాన్యం కిందిభాగం నానింది. మరోవైపు వరి పంట సైతం కొంతమేరకు దెబ్బతింది.

వరంగల్‌లో మారెపల్లి నామినేషన్

తరలిన బీఆర్‌ఎస్ శ్రేణులు

దేవరుప్పుల, ఏప్రిల్ 22: వరంగల్ పార్లమెంట్ స్థానం నుంచి బీఆర్‌ఎస్ అభ్యర్థిగా బరిలో నిలిచిన మారెపల్లి సుధీర్‌కుమార్ సోమవారం వరంగల్ కలెక్టరేట్‌లో నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీకి మండలం నుంచి బీఆర్‌ఎస్ శ్రేణులు భారీగా తరలివెళ్లాయి. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పిలుపుమేరకు అన్ని గ్రామాల నుంచి గులాబీ శ్రేణులు హాజరయ్యాయి. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్, ప్రధాన కార్యదర్శి చింత రవి, నాయకులు సోమయ్య, నర్సింహులు, రాంసింగ్, చంద్రమౌళి, విద్యాసాగర్, బద్రి ఉన్నారు .

దేవరుప్పుల నుంచి వెళ్తున్న గులాబీ శ్రేణులు

లింగాలఘనపురంలో..

కొడకండ్ల: నామినేషన్‌కు తరలిన నాయకులు

లింగాలఘనపురంలో..

లింగాలఘనపురం: బీఆర్‌ఎస్ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మారెపల్లి సుధీర్‌కుమార్ నామినేషన్ మహోత్సవానికి మండలం నుంచి పార్టీ శ్రేణులు సోమవారం భారీగా తరలివెళ్లారు. వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు నెల్లుట్ల బైపాస్ రోడ్డుపైకి చేరుకున్నారు. అనంతరం అక్కడి నుంచి పలు వాహనాల్లో వరంగల్‌కు వెళ్లారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బస్వగాని శ్రీనివాస్‌గౌడ్, నాయకులు ఉడుగుల భాగ్యలక్ష్మి, లింగమూర్తి, సుధీర్ కుమార్, కరుణాకర్, శ్రీహరి, విష్ణు పాల్గొన్నారు.

కొడకండ్లలో..

కొడకండ్ల : బీఆర్‌ఎస్ పార్లమెంటు అభ్యర్థి డాక్టర్. సుధీర్‌కుమార్ నామినేషన్ కార్యక్రమానికి పార్టీ మండల నాయకులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు సింధె రామోజీ, నాయకులు మేటి సోమరాములు, బీఆర్‌ఎస్ యూ త్ అధ్యక్షుడు దేశగాని సతీశ్, శిరీషామల్లేశ్, రణధీర్ పాల్గొన్నారు.

పిడుగుపాటుకు రెండు గేదెలు మృతి

పిడుగు పడి మృతి చెందిన గేదెలు

దేవరుప్పుల, ఏప్రిల్ 22: మండలంలో ఆదివారం రాత్రి ఉరుములు, మెరుపులతో వర్షం కురిసింది. పిడుగులు పడి రైతు తోటకూరి కొమురయ్యకు చెందిన రెండు పాడి గేదెలు మృతి చెందాయి. కొమురయ్య సాయంత్రం పశువులను మేపి తన వ్యవసాయ బావి వద్ద కట్టేశాడు. రాత్రి 10 గంటల సమయంలో పిడుగు పడి గేదెలు మృతి చెందాయి. ఇందులో ఒకటి పాలిచ్చే గేదె కాగా పిడుగుపడ్డ సమయంలోనే మృతి చెందింది. పిడుగుపాటుకు గురైన మరో గేదె సోమవారం మృతి చెందింది. కాగా చనిపోయిన గేదెకు సంబంధించిన దూడ దొడ్లో కట్టేయడంతో బతికి బయటపడింది. మృతి చెందిన పశువుల విలువ రూ.లక్షన్నర వరకు ఉంటుందని పలువురు తెలిపారు. బాధిత రైతుకు ప్రభుత్వం పరిహారం చెల్లించాలని వారు కోరారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

పాలకుర్తి, ఏప్రిల్22 : అకాల వర్షంతో పలు గ్రామాల్లో ధాన్యం తడిసినందున ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, నాయకులు సోమసత్యం కోరారు. మండల కేంద్రంలో ఎఫ్‌ఎస్‌సీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం వారు పరిశీలించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ధాన్యాన్ని ఆరబోసేందుకు స్థలం లేకపోవడంతోనే రైతులు నానా ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. చేసేదేమీ లేక కొందరు రోడ్లపై అరబోశారని, దీనికి అధికారుల నిర్లక్ష్యమే కారణమన్నారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. నాయకులు ఇంద్రారెడ్డి, సోమన్న పాల్గొన్నారు.

పాఠశాలలో అభివృద్ధి పనులు ప్రారంభం

పనులను ప్రారంభిస్తున్న గోవర్ధన్

చిల్పూరు,ఏప్రిల్ 22 : మండలంలోని చిన్నపెండ్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం మరుగుదొడ్ల మరమ్మతు పనులను మండల నోడల్ అధికారి, ఎంఈవో గోవర్ధన్, ఎంపీటీసీ ఉమ సమ్మ య్య ప్రారంభించారు. పాఠశాలలో అభివృద్ధి పనులకు రూ.3.52 లక్ష లు మంజూరు కాగా, వీటిలో రూ.88 వేలతో మరుగుదొడ్ల మరమ్మతుతోపాటు విద్యుత్, తాగునీటి పనులను ప్రారంభించినట్లు తెలిపారు.

బీజేపీ నాయకులకు ఓటడిగే హక్కు లేదు

దేవరుప్పుల, ఏప్రిల్ 22 : నిత్యం ప్రజల్లో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్న పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డిపై బీజేపీ నాయకులు ఆరోపణలు చేస్తే గ్రామాల్లో తిరుగనివ్వమని కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. ఈ మేరకు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాం సోమవారం విలేకరులతో మాట్లాడారు. శాసనసభ ఎన్నికల్లో పరాజయం పొందిన మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్, లేగ రాంమోహన్‌రెడ్డి కాంగ్రెస్ నేతలపై ఆరోపణలు చేయడంపై ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు. సొంత నిధులతో నియోజకవర్గంలోని నిరుద్యోగులకు స్కిల్ డెవలప్‌సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్న ఘనత ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి, కాంగ్రెస్ నేత ఝాన్సీరెడ్డికి చెందుతుందన్నారు. కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు ఉప్పుల సురేశ్‌బాబు, డీసీసీ కార్యదర్శి కాసారపు ధర్మారెడ్డి, ఎస్టీసెల్ అధ్యక్షుడు సజ్జన్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఇనుముల నాగరాజు, యాకస్వామి, ఓడపెల్లి రవి, రమేశ్, సురేశ్ పాల్గొన్నారు.

ధ్వజస్తంభానికి భక్తుల జలాభిషేకం

ధ్వజ స్తంభానికి జలాభిషేకం చేస్తున్న భక్తులు

జఫర్‌గఢ్, ఏప్రిల్ 22 : మండల కేంద్రంలోని శ్రీ ఉమా నీలకంఠస్వామి ఆలయం లో ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా వేదపండితులతో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలోని ఆడబిడ్డలు తమ ఇళ్ల నుంచి కొత్త బిందెల్లో తెచ్చిన నీళ్లను ధ్వజ స్తంభంపై పోసి అభిషేకించారు. మంగళ, బుధవారాల్లో శివాలయం లో హోమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ బాధ్యులు తెలిపారు. బుధవారం ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన ఉంటుందని ఆలయ ప్రధాన అర్చకులు యల్లంభట్ల శశిధర్‌శర్మ తెలిపారు. ఆ ఆలయ కమిటీ అధ్యక్షుడు మంచాల ఎల్లయ్య, గౌరవాధ్యక్షుడు భిక్షపతి, ఉపాధ్యక్షులు యాకయ్య, కోశాధికారి అంచూరి యుగేందర్ పాల్గొన్నారు.

పెద్దమ్మ తల్లి, ఎల్లమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠాపన

స్టేషన్ ఘన్‌పూర్ : మండలంలోని ఇప్పగూడెంలో పెద్దమ్మతల్లి, ఎల్లమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలు సోమవారం ప్రారంభమైనట్లు ఉత్సవ కమిటీ చైర్మన్ పిట్టల శ్రీనివాస్ తెలిపారు. ఈ నెల 25వ తేదీ వరకు ప్రతిష్ఠాపన వేడుకలుంటాయని ఆయన పేర్కొన్నారు. పురోహితులు బొర్రా హరికిషన్ శర్మ, పాండురంగ శాస్త్రి, మల్ విజయ సుబ్రహ్మణ్య సిద్ధాంతి ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ వైస్ చైర్మన్ లింగనబోయిన వెంకటేశ్వర్లు, కార్యదర్శి అన్నెపు యాకయ్య, డైరెక్టర్లు టీ ఐలయ్య, లింగనబోయిన రవి, అన్నెపు రాములు, పిట్టల నాగరాజు, లింగనబోయిన ఎల్లయ్య, అన్నెపు సోమయ్య, పిట్టల నాగయ్య, కుమారస్వామి పాల్గొన్నారు.

ఇప్పగూడంలో పూజలు చేస్తున్న భక్తులు

నేడు క్షీరగిరి క్షేత్రంలో గిరిప్రదక్షిణ

పాలకుర్తి : స్వయంభు సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి క్షీరగిరిక్షేత్రంలో మంగళవారం గిరిప్రదక్షిణ నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకుడు దేవగిరి అనిల్‌కుమార్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మంగళవారం ఉదయం 5 గంటలకు సోమేశ్వర ఆలయ ప్రాంగణం నుంచి ఓంకారేశ్వరస్వామి క్షీరగిరి చుట్టూ గిరిప్రదక్షిణ నిర్వహిస్తున్నట్లుతెలిపారు. భక్తులు తరలివచ్చి జయప్రదం చేయాలన్నారు.

తడిసిన ధాన్యం కొనుగోలు చేస్తాం

అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్

జనగామ చౌరస్తా, ఏప్రిల్ 22 : అకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తామని, రైతులు ఏమాత్రం అధైర్యపడొద్దని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి సివిల్ సప్లయ్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ డీఎస్ చౌహాన్ సంబంధిత అన్ని శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం రోహిత్ సింగ్ మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరుగుతున్నదని తెలిపారు. జిల్లాలో 195 కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు 5397 మంది రైతుల నుంచి 30,055 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. ఇందులో 1705 మంది రైతులకు రూ.18.44 కోట్ల ధాన్యం డబ్బులు చెల్లించినట్లు తెలిపారు. అకాల వర్షాల నేపథ్యంలో నాలుగు వేల టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు రోహిత్ సింగ్ సూచించారు. తడిసిన ధాన్యాన్ని రైతులు ఆరబెట్టుకునేందుకు కొనుగోలు కేంద్రాల వద్ద సిబ్బంది సహరించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డీసీఎస్‌వో రోజారాణి, సివిల్ సప్లయ్ డీఎం ప్రసాద్, మార్కెటింగ్ అధికారి నరేంద్ర, డీఏవో వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు రాష్ట్ర స్థాయి పురస్కారాలు

ప్రశంసాపత్రాలు అందుకుంటున్న యాకయ్య, హరికృష్ణ

స్టేషన్ ఘన్‌పూర్, ఏప్రిల్ 22 : 108 అంబులెన్స్ ద్వారా ఉత్తమ వైద్య సేవలు అందించిన సిబ్బందికి రాష్ట్ర స్థాయి పురస్కారాలు లభించాయి. డివిజన్ కేంద్రానికి చెందిన ఈఎంటీ హరికృష్ణ, పైలెట్ యాకయ్య 18 ఏళ్లుగా 108 వాహనంలో విధులు నిర్వర్తిస్తున్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని కాపాడినందుకుగాను ఈఎంఆర్‌ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ ఎమర్జెన్సీ కార్యాలయం వారు రాష్ట్ర స్థాయి అవార్డులు అందించారు. వీరికి ప్రధాన కార్యాలయంలో 108 సీఈవో ఖాలిద్, డైరెక్టర్ వెంకటేశం ప్రశంసా పత్రాలు అందించి సత్కరించారు. మరోవైపు పురస్కారాలు పొందిన వారిని జిల్లా ప్రోగ్రాం మేనేజర్ నసీరుద్దీన్, జిల్లా మేనేజర్ మండ శ్రీనివాస్ అభినందించారు.

చోరీ కేసులో నిందితుడి అరెస్ట్

- రూ.2 లక్షల నగదు, బైక్ స్వాధీనం
- వెస్ట్‌జోన్ డీసీపీ సీతారాం వెల్లడి

నిందితుడి అరెస్ట్ వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ

జనగామ చౌరస్తా, ఏప్రిల్ 22 : జిల్లా కేంద్రంలో గత నెల 26న పట్టపగలే కారు డోరు అద్దాలు ధ్వంసం చేసి రూ.2 లక్షలను చోరీ చేసిన ఇద్దరు నిందితుల్లో ఒకరిని అరెస్ట్ చేసినట్లు వరంగల్ వెస్ట్‌జోన్ డీసీపీ పీ సీతారాం తెలిపారు. మరో నిందితుడి కోసం గాలింపు చేపట్టినట్లు పేర్కొన్నారు. సోమవారం జనగామ అర్బన్ పీఎస్‌లో ఏసీపీ అంకిత్ కుమార్‌తో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. సీతారాం మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రంలోని శివమొగ్గ జిల్లా భద్రావతి టౌన్‌కు చెందిన హరీశ్ (24) (ప్రస్తుతం భీమా అశ్విని లే ఔట్ మండకల్లి, మైసూరు) అక్కడే కార్ అండ్ కార్స్ షాపులో స్టిక్కరింగ్ పనిచేసేవాడు. సులువుగా డబ్బు సంపాదించేందుకు చోరీలను ఎంచుకున్నారు. ఈ క్రమంలో గత నెల 26వ తేదీన దేవరుప్పుల మండలం కడవెండికి చెందిన తుమ్మ ప్రతాప్‌రెడ్డి తన కారులో జనగామలోని ఐసీఐసీఐ బ్యాంకులో రూ.2 లక్షలు డ్రా చేశాడు. కారును పార్కింగ్ చేసి వెళ్లగా హరీశ్‌తో పాటు మరో నిందితుడు నిఖిలేశ్ కలిసి రాయల్ ఎన్‌ఫీల్డ్ అడ్వెంచర్స్ హిమాలయ బైక్‌పై వెంబడించారు. పార్క్ చేసిన కారు అద్దాలు ధ్వంసం చేసి అందులో ఉన్న నగదు రూ.2 లక్షలు చోరీ చేసి బైక్‌పై పారిపోయినట్లు డీసీపీ సీతారాం పేర్కొన్నారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీసీ కెమెరాల ఫుటేజీ ఆధారంగా క్రైమ్, సీసీఎస్, ఐటీకోర్ బృందాలు కలిసి సినీ ఫక్కీలో నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. నిందితుడు హరీశ్ జనగామలో మరోసారి చోరీ కోసం సోమవారం ఇక్కడికి రాగా పోలీసుల తనిఖీల్లో చిక్కాడని సీతారాం పేర్కొన్నారు. నిందితుడి నుంచి రూ.2 లక్షలతోపాటు రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్‌ను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. అర్బన్ సీఐ ఎల్ రఘుపతిరెడ్డితో పాటు ఎస్సై భరత్, సీసీఎస్ ఏఎస్సై శ్రీనివాసరాజు, క్రైమ్ కానిస్టేబుల్ కరుణాకర్, రామన్న, అనిల్ కుమార్, సాగర్, సురేశ్, వంశీ, విశ్వేశ్వర్, సాల్మన్, నాగేశ్, ప్రవీణ్‌ను డీసీపీ సీతారాం, ఏసీపీ అంకిత్ కుమార్‌ను ఆయన అభినందించారు. పలువురు సిబ్బందికి రివార్డులను కూడా అందజేశారు.

ఎన్నికల వ్యయ పరిశీలకుడిని కలిసిన జిల్లా ఎన్నికల అధికారి

జనగామ చౌరస్తా, ఏప్రిల్ 22 : భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకుడు సాయన్ దెబర్మను సోమవారం స్థానిక ఆర్అండ్‌బీ అతిథి గృహంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందించారు. ఈ సందర్భంగా దెబర్మ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అభ్యర్థుల ఎన్నికల వ్యయాలపై సంబంధిత అధికారులు నిరంతరం నిఘా ఉంచడంతో పాటు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెస్ట్‌జోన్ డీసీపీ సీతారాం, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్, ఆర్డీవోలు కొమురయ్య, వెంకన్న, నోడల్ అధికారి, పీఆర్ ఈఈ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

పాలకుర్తి, ఏప్రిల్22: సైబర్ నేరాలపై బాలికలు అప్రమత్తంగా ఉండాలని సీఐ మహేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సాయి ప్రసన్నకుమార్, పాఠశాల ప్రత్యేక అధికారి నవీన పాల్గొన్నారు.

డ్రైనేజీలను శుభ్రం చేసిన జీపీ సిబ్బంది

'నమస్తే తెలంగాణ'కు స్పందన

స్టేషన్ ఘన్‌పూర్, ఏప్రిల్ 22 : పైపులైన్ లీకేజీతో కలుషితమవుతున్న మిషన్‌భగీరథ నీరు, అస్తవ్యస్త డ్రైనేజీలతో ప్రజలు పడుతున్న ఇబ్బందులపై 'నమస్తే తెలంగాణ'లో ప్రచురితమైన కథనానికి గ్రామ పంచాయతీ సిబ్బంది స్పందించారు. దీంతో స్థానిక 5, 8 వార్డుల్లో డ్రైనేజీలను శుభ్రం చేయడంతోపాటు 11వ వార్డులోని మిషన్ భగీరథ పైపు లైన్ లీకేజీకి సోమవారం మరమ్మతు చేశారు. ప్రజల సమస్యలను జీపీ దృష్టికి తెచ్చిన 'నమస్తే తెలంగాణ'కు ఆయా వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి సత్యం తెలిపారు.

8వ వార్డులో డ్రైనేజీని శుభ్రం చేస్తున్న జీపీ సిబ్బంది

కస్టమర్‌పై బార్ నిర్వాహకుల దాడి

జనగామ చౌరస్తా, ఏప్రిల్ 22 : జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం సమీపంలోని స్వాగత్ ఎలైట్ బార్‌లో ఆదివారం రాత్రి 11.30 గంటల సమయంలో ఘర్షణ జరిగింది. మద్యం సేవించడానికి బార్‌కు వచ్చిన ఓ కస్టమర్ అందులోని సిబ్బందిని అసభ్యపదజాలంతో దూషించడంతో గొడవ జరిగింది. దీంతో ఆగ్రహానికి గురైన బార్ నిర్వాహకులు కస్టమర్‌పై కర్రతో దాడిచేసి గాయపర్చినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. దీనిపై అర్బన్ సీఐ ఎల్ రఘుపతిరెడ్డిని వివరణ కోరగా.. బార్‌లో గొడవ జరిగిన విషయం వాస్తవమేనన్నారు. కానీ దీనికి సంబంధించి ఇరువర్గాల నుంచి ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.